నృసింహశతకము

శ్రీలక్ష్మీనృసింహాయ నమః.

శ్రీ మనోహర సురార్చిత సింధుగంభీర
భక్తవత్సల కోటిభానుతేజ
కంజనేత్ర హిరణ్యకశ్యపాంతక శూర
సాధురక్షణ శంఖచక్రహస్త
ప్రహ్లాదవరద పాపధ్వంస సర్వేశ
క్షీరసాగరశాయి కృష్ణవర్ణ
పక్షివాహన నీలభ్రమరకుంతలజాల
పల్లవారుణపాదపద్మయుగళ
తే. చారుశ్రీచందనాగరుచర్చితాంగ
కుందకుట్మలదంత వైకుంఠధామ
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 1

సీ. పద్మలోచన సీసపద్యముల్ నీమీఁదఁ
జెప్పఁబూనితి నయ్య చిత్తగింపు
గణయతిప్రాసలక్షణముఁ జూడఁగ లేదు
పంచకావ్యశ్లోకపఠన లేదు

కర్కసంబులు వల్కి వెక్కిరించిన నేమి
తీవ్రకోపముచేతఁ దిట్టి నేమి
మెచ్చుమాటలచేత నెమ్మె లాడిన నేమి
వేరి దాపట గేలి చేయు నేమి
తే. కల్పవృక్షమువలె నీవు గల్గ నింకఁ
బ్రజలలక్ష్యంబు నా కేల పద్మనాభ
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర.
సీ. చిత్తశుద్ధిగ నీకు సేవఁ జేసెదఁ గాని
పుడమిలో జనులమెప్పులకుఁ గాదు
జన్మపావనతకై స్మరణఁ జేసెదఁ గాని
సరివారిలోఁ బ్రతిష్ఠలకుఁ గాదు
ముక్తికోసరము నే మ్రొక్కి వేఁడెదఁ గాని
దండిభాగ్యమునిమిత్తంబు గాదు
నిన్నుఁ బొగడను విద్య నేర్చితినే గాని
కుక్షి నిండెడుకూటికొఱకుఁ గాదు
తే. పారమార్థికమునకు నేఁ బాటుపడితిఁ
గీర్తికి నపేక్షపడలేదు కృష్ణవర్ణ
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర.
సీ. శ్రవణరంధ్రముల నీసత్కథల్ పొగడంగ
లేశ మానందంబు లేనివాఁడు
పుణ్యవంతులు నిన్నుఁ బూజ సేయఁగఁ జూచి
భావమం దుత్సాహపడనివాఁడు

భక్తవర్యులు నీప్రభావముల్ పొగడంగఁ
 దత్పరత్వము లేక । తలఁగువాఁడు
తనచిత్తమందు నీధ్యాన మెన్నఁడు లేక
 కాల మంతయు వృథా । కడపువాఁడు
తే. వసుధలో నెల్ల వ్యర్థుండు । వాఁడె యగును
మఱియుఁ జెడుఁగాక యెప్పుడు । మమత నొంది
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ । దురితదూర. 8

సీ. గౌతమీస్నానానఁ । గడతేఱుదా మంటె
 మొనసి చన్నీళ్లలో । మునుఁగ లేను
దీర్ఘయాత్రలచేఁ గృతార్థుఁ డౌదామంటె
 బడలి నేమంబు లే । నడపలేను
దానధర్మముల సద్గతిని జెందుదమంటి
 ఘనముగా నావద్ద । ధనము లేదు
తప మాచరించి సార్థకత నొందుద మంటె
 నిమిష మైన మనస్సు । నిలుపలేను
తే. కష్టముల కోర్వ నాచేతఁ । గాదు నిన్ను
స్మరణ చేసెద నాయథాశక్తి కొలఁది
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ । దురితదూర. 9

సీ. అర్థివాండ్రకు నీక । హానిఁ జేయుటకంటెఁ
 దెంపుతో వసనాభి । దినుట మేలు
ఆఁడుబిడ్డలసొమ్ము । లపహరించుటకంటె
 బండఁ గట్టుక నూతఁ । బడుట మేలు

పరులకాంతలఁ బట్టి — బలిమిఁ గూడుటకంటె
బడబాగ్నికీలలఁ — బడుట మేలు
బ్రతుకఁ జాలక దొంగ — పనులు సేయుటకంటెఁ
గొంగుతో ముష్టెత్తి — కొనుట మేలు
తే. జలజదళనేత్ర నీభక్త — జనులతోడ
జగడమాడెడుపనికంటెఁ — జావు మేలు
భూషణవికాస శ్రీధర్మ — పురనివాస
దుష్టసంహార నరసింహ — దురితదూర. 10

సీ. గార్దభంబున కేల — కస్తూరితిలకంబు
మర్కటంబున కేల — మలయజంబు
శార్దూలమున కేల — శర్కరాపూపంబు
సూకరంబున కేల — చూతఫలము
మార్జాలమున కేల — మల్లెపువ్వులబంతి
గుడ్లగూబకు నేల — కుండలములు
మహిషంబునకును నిర్మ — లవస్త్ర మది యేల
బకసంతతికి నేల — పంజరంబు
తే. ద్రోహచింతనఁ జేసెడి — దుర్జనులకు
మధుర మైనట్టి నీనామ — మంత్ర మేల
భూషణవికాస శ్రీధర్మ — పురనివాస
దుష్టసంహార నరసింహ — దురితదూర. 11

సీ. పసరంబు పంజైనఁ — బసులకాపరితప్పు
ప్రజలు దుర్జనులైనఁ — బ్రభునితప్పు
భార్య గయ్యాళైనఁ — బ్రాణనాథునితప్పు
తనయుఁడు దుష్టయినఁ — దండ్రితప్పు

సైన్యంబు చెదరిన సైన్యనాథునితప్పు
కూఁతురు చెడుగైన మాతతప్పు
అశ్వంబు చెడుగైన నారోహకునితప్పు
దంతి దుష్టయిన మావంతుతప్పు
తే. ఇట్టితప్పు లెఱుంగక యిచ్చవచ్చి
నటులు మెలఁగుదు రిప్పు డీయవనిజనులు
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 12

సీ. కోఁతికి జలతారుకుళ్ళాయి యేటికి
విరజాజిపూదండ విధవ కేల
ముక్కిఁడితొత్తుకు ముత్తెంపు నత్తేల
నద్ద మేమిటికి జాత్యంధునకును
మాచకమ్మకు నేల మౌక్తికహారముల్
క్రూరచిత్తునికి సద్గోష్ఠు లేల
అంకుఁబోతున కేల బింకంపునిష్ఠలు
వావి యేటికి దుష్టవర్తనునకు
తే. మాటనిలుకడ నుంకరిమోటు కేల
చెవిటివానికి సత్కథాశ్రవణ మేల
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 13

సీ. మాన్యంబు లీయ సమర్థుఁ డొక్కఁడు లేఁడు
మాన్యముల్ చెఱుప సమర్థు లంత
యెండినయూళ్ళగో డెఱిఁగింపఁ డెవ్వఁడుఁ
బండినయూళ్ళకుఁ బ్రభువు లంత

యితఁడు పేద యటంచు నెఱిఁగింపఁ డెవ్వండు
గలవారిసిరు లెన్నఁ గలరు చాలఁ
దనయాలిచేష్టలఁ దప్పెన్నఁ డెవ్వండు
బెఱకాంతలం గెన్నఁ బెద్ద లంత
తే. యిట్టిదుష్టుల కధికార మిచ్చినట్టి
ప్రభులతప్పు లటంచును బలుకవలెను
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 14

సీ. తల్లిగర్భమునుండి ధనము తేఁ డెవ్వండు
వెళ్లిపోయెడినాఁడు వెంటరాదు
లక్షాధికారైన లవణ మన్నమె కాని
మెఱుఁగుబంగారంబు మ్రింగఁబోఁడు
విత్త మార్జనచేసి విఱ్ఱవీఁగుటె కాని
కూడఁబెట్టినసొమ్ము తోడరాదు
పొందుగా మఱుఁగైన భూమిలోపలఁ బెట్టి
దానధర్మము లేక దాఁచి దాఁచి
తే. తుదను దొంగల కిత్తురో దొరల కవునొ
తేనె జుంటీఁగ లియ్యవా తెరువరులకు
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 15

సీ. లోకమం దెవఁడైన లోభిమానవుఁ డున్న
భిక్ష మర్థికిఁ జేతఁ బెట్టలేఁడు
తాను బెట్టకయున్నఁ దగవు పుట్టదు గాని
యొరులు పెట్టఁగఁ జూచి యోర్వలేఁడు

గాలిదగ్గఱఁ జేరి * తనముల్లె చెడినట్లు
జిహ్వాతోఁ జాడీలు * చెప్పుచుండు
ఫలము విఘ్నంబైన * బలుసంతసము నందు
మేలు గల్గినఁ జాల * మిడుకుచుండు
తే. శ్రీరమానాథ యిటువంటి * క్రూరునకును
భిక్షుకులశత్రు వని పేరు * పెట్టవచ్చు
భూషణవికాస శ్రీధర్మ * పురనివాస
దుష్టసంహార నరసింహ * దురితదూర. 16

సీ. తనువులోఁ బ్రాణముల్ * తర్లిపోయెడివేళ
నీస్వరూపమును ధ్యా * నించునతఁడు
నిమిషమాత్రములోన * నిన్నుఁ జేరును గాని
యమునిచేతికిఁ జిక్కి * శ్రమలఁ బడఁడు
పరమసంతోషాన * భజన సేసెడివారి
పుణ్య మే మనవచ్చు * భోగిశయన
మోక్షము నీదాస * ముఖ్యులకగుఁ గాని
నరక మెక్కడి దయ్య * నళిననేత్ర
తే. కమలనాభునిమహిమలు * గానలేని
తుచ్ఛులకు ముక్తి దొరకుట * దుర్లభంబు
భూషణవికాస శ్రీధర్మ * పురనివాస
దుష్టసంహార నరసింహ * దురితదూర. 17

సీ. నీలమేఘశ్యామ * నీవె తండ్రివి మాకుఁ
గమలవాసిని మమ్ముఁ * గన్నతల్లి
నీభక్తవరు లంత * నిజమయినబాంధవుల్
నీకటాక్షము మాక * నేకధనము

నీకీర్తనలు మాకు లోకప్రపంచంబు
నీసహాయము మాకు నిత్యసుఖము
నీమంత్రమే మాకు నిష్కళంకపువిద్య
నీపదధ్యానంబు నిత్యజపము
తే. తోయజాతాక్ష నీపాదతులసిదళము
రోగముల కౌషధము బ్రహ్మరుద్రవినుత
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 18
సీ. బ్రతికినన్నాళ్లు నీభజన తప్పను గాని
మరణకాలమునందు మఱతునేమొ
యావేళ యమదూత లాగ్రహంబున వచ్చి
ప్రాణముల్ పెకలించి పట్టునపుడు
కఫవాతపైత్యముల్ గప్ప గాబరచేతఁ
గంప ముద్భవ మంది కష్టపడుచు
నాజిహ్వతో నిన్ను నారాయణా యంచుఁ
బిలుతునో శ్రమచేతఁ బిలువలేనొ
తే. నాఁటి కిప్పుడె భక్తి నీనామ మిదిగొ
తలఁచెదను జేవి నిడవయ్య ధైర్యముగను
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 19
సీ. పాంచభౌతికము దుర్బలమైనకాయం బి
దెప్పుడో విడుచుట యెఱుక లేదు
శతవర్షములదాఁక మితముఁ జెప్పిరి గాని
నమ్మరా దామాట నెమ్మనమున

బాల్యమందో మంచి*ప్రాయమందో లేక
ముదిమియందో లేక * ముసలియందొ
యూరనో యడవినో * యుదక*మధ్యముననో
యెప్పుడో విడుచుట * యెఱుఁగంబో
తే. మరణమే నిశ్చయము బుద్ధి*మంతులకైన
దేహ మున్నంతలో మిమ్ముఁ * దెలియవలయు
భూషణవికాస శ్రీధర్మ*పురనివాస
దుష్టసంహార నరసింహ * దురితదూర. 20
సీ. తల్లిదండ్రులు భార్య * తనయు లాప్తులు బావ
మఱఁదు లన్నలు మేన*మామగారు
ఘనముగా బంధువుల్ * గల్గినప్పటికైనఁ
దాను దర్లఁగ వెంటఁ * దగిలి రారు
యమునిదూతలు ప్రాణ * మపహరించుక పోఁగ
మమతతోఁ బోరాడి * మాన్ప లేరు
బలఁగ మందఱు దుఃఖ*పడుట మాత్రమె కాని
యించుక యాయుష్య * మియ్యలేరు
తే. చుట్టములమీఁది భ్రమ దీసి * చూరఁ జెక్కి
సంతతము మిమ్ము నమ్ముట * సార్థకంబు
భూషణవికాస శ్రీధర్మ*పురనివాస
దుష్టసంహార నరసింహ * దురితదూర. 21
సీ. ఇభరాజవరద ని * న్నెంత పిల్చినఁగాని
మాఱు పల్కవ దేమి * మౌనితనము
మునిజనార్చిత నిన్ను * మ్రొక్కి వేఁడినఁ గాని
కనులఁ బడవదేమి * గడుసుఁదనము

చాల దైన్యమునొంది * చాటు చొచ్చినఁ గాని
భాగ్య మియ్య వదేమి * ప్రౌఢతనము
స్థిరముగా నీపాద * సేవఁ జేసెద నన్న
దొరకఁ జాల వదేమి * ధూర్తతనము
తే. మోక్షదాయక యిటువంటి * మూర్ఖజనుని
కష్టపెట్టిన నీ కేమి * కడుపు నిండు
భూషణవికాస శ్రీధ * ర్మపురనివాస
దుష్టసంహార నరసింహ * దురితదూర. 22

సీ. నీమీఁదికీర్తనల్ * నిత్యగానము చేసి
రమ్య మొందింప నా * రదుఁడఁ గాను
సావధానముగ నీ * చరణపంకజసేవ
సలిపి మెప్పింపంగ * శబరిఁ గాను
బాల్యమప్పటినుండి * భక్తినీయందులఁ
గలుగను బ్రహ్లాద * ఘనుఁడఁ గాను
ఘనముగా నీమీఁద * గ్రంథముల్ గల్పించి
వినుతి సేయను వ్యాస * మునిని గాను
తే. సాధుఁడను మూర్ఖుఁడను మను * ష్యాధముఁడను
హీనుఁడను జుమ్మి నీవు న * న్నేలుకొమ్ము
భూషణవికాస శ్రీధ * ర్మపురనివాస
దుష్టసంహార నరసింహ * దురితదూర. 23

సీ. అతిశయంబుగఁ గల్ల * లాడ నేర్చితిఁ గాని
పాటిగా సత్యముల్ * పలుకనేర
సత్కార్యవిఘ్నముల్ * సలుప నేర్చితిఁ గాని
యిష్ట మొందఁగ నిర్వ * హింపనేర

నౌకరిసాహెబుకు దోసి – లొగ్గనేర్చితిఁ గాని
చెలువుగా ధర్మంబు – సేయనేర
ధనము లియ్యంగ వ – ద్దనఁగ నేర్చితిఁ గాని
శీఘ్ర మిచ్చెదనట్లు – చెప్పనేరఁ
తే. బంకజాతాక్ష నే నెంతో – పాతకుఁడను
దప్పు లన్నియు నున్నింపు – తండ్రి నీవె
భూషణవికాస శ్రీధర్మ – పురనివాస
దుష్టసంహార నరసింహ – దురితదూర. 24

సీ. ఉర్వీలో నాయుష్య – మున్న పర్యంతంబు
మాయసంసారంబు – మరిగి నరుఁడు
సకలపాపము లైన – సంగ్రహించును గాని
నిన్నుఁ జేరెడియుక్తి – నేర్వలేఁడు
తుదను గాలునియొద్ది – దూత లిద్దఱు వచ్చి
గుంజుక చని వారు – కొట్టుచుండ
హింస కోర్వఁగలేక – యేడ్చి గంతులు వైచి
దిక్కు లే దని నాలుగు – దిశలుఁ జూడఁ
తే. దన్ను విడిపింప వచ్చెడి – ధన్యుఁ డేఁడి
ముందె నీదాసుఁ డై యున్న – ముక్తి గలుగు
భూషణవికాస శ్రీధర్మ – పురనివాస
దుష్టసంహార నరసింహ – దురితదూర. 25

సీ. అధికవిద్యావంతు – లప్రయోజకు లైరి
పూర్ణశుంఠలు సభా – పూజ్యు లైరి
సత్యవంతులమాట – జనవిరోధం బాయె
వదరుపోతులమాట – వాసి కెక్కె

ధర్మవాదనపరుల్ దారిద్ర్య మొందిరి
        పరమలోభులు ధనప్రాప్తులైరి
పుణ్యవంతులు రోగభూతపీడితులైరి
        దుష్టమానవులు వర్ధిష్ణులైరి
తే. పక్షివాహన మావంటి భిక్షుకులకు
శక్తి లేదాయె నిఁక నీవె చాటు మాకు
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహా దురితదూర. 26

సీ. భుజబలంబునఁ బెద్దపులులఁ జంపఁగవచ్చుఁ
        బాముకంఠముఁ జంకఁ బట్టవచ్చు
బ్రహ్మరాక్షసకోట్లఁ బాఱఁ దోలఁగవచ్చు
        మనుజులరోగముల్ మాన్పవచ్చు
జిహ్వ కిష్టముగాని చేఁదు మ్రింగఁగవచ్చు
        బదనుఖడ్గముచేత నదుమవచ్చుఁ
గష్ట మొందుచు ముండ్లకంపలోఁ జొరవచ్చుఁ
        దిట్టుపోతులనోళ్లు కట్టవచ్చుఁ
తే. బుడమిలో దుష్టులకు జ్ఞానబోధ దెలిపి
సజ్జనులఁ జేయలేఁ డెంతచతురుఁడైన
భూషణవికాస శ్రీధర్మ పురనివాస
దుష్టసంహార నరసింహా దురితదూర. 27

సీ. అవనిలోఁ గలయాత్ర లన్ని చేయఁగవచ్చు
        ముఖ్యమౌనదులందు మునుఁగవచ్చు
ముక్కు పట్టుక సంధ్య మొనసి వార్వఁగవచ్చుఁ
        దిన్నగా జపమాలఁ ద్రిప్పవచ్చు

వేదాల కర్థంబు విఱిచి చెప్పఁగవచ్చు
శ్రేష్ఠక్రతువు లెల్లఁ జేయవచ్చు
ధనము లక్షలు కోట్లు దాన మియ్యఁగవచ్చు
నైష్ఠికాచారముల్ నడపవచ్చుఁ
తే. జిత్త మన్యస్థలంబునఁ జేరకుండ
నీపదాంభోజములయందు నిలుపరాదు
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 28
సీ. కర్ణయుగ్మమున నీకథలు సోఁకినఁ జాలుఁ
బెద్దపోగులజోళ్లు పెట్టినట్లు
చేతు లెత్తుచుఁ బూజ సేయఁ గల్గినఁ జాలు
దోరయఁగాఁ గడియాలు దొడిగినట్లు
మొనసి మస్తకముతో మ్రొక్కఁగల్గినఁ జాలుఁ
జెలువ మైనతురాయి చెక్కినట్లు
గళము నొవ్వఁగ నిన్నుఁ బలుకఁ గల్గినఁ జాలు
వింతగాఁ గంఠీలు వేసినట్లు
తే. పూని నినుఁ గొల్చుటే సర్వభూషణంబు
లితరభూషణముల నిచ్చ నేలకోర
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 29
సీ. భువనరక్షక నిన్నుఁ బొగడ నేరనినోరు
ప్రజకు గోచర మైనపాడుబొంద
సురవరార్చిత నిన్నుఁ జూడఁ గోరనికనుల్
జలములోపల నెల్లిసరపుగుండ్లు

శ్రీరమాధిప నీకు § సేవఁ జేయని మేను
కూలి కమ్ముడు వోని § కొలిమితిత్తి
వేడ్కతో నీకథల్ § వినని కర్ణములైనఁ
గఠినశిలాదులఁ § గలుగుతొలలు
తే. పద్మలోచన నీమీఁద § భక్తి లేని
మానవుఁడు రెండుపాదాల § మహిష మయ్య
భూషణవికాస శ్రీధర్మ § పురనివాస
దుష్టసంహార నరసింహ § దురితదూర. 30
సీ. అతివిద్య నేర్చుట § యన్నవస్త్రములకే
పశుల నార్జించుట § పాలకొఱకె
సతిని బెండ్లాడుట § సంసారసుఖముకే
సుతులఁ బోషించుట § గతులకొఱకె
సైన్యముల్ గూర్చుట § శత్రుభయమునకే
సాము నేర్చుట లెల్లఁ § జావుకొఱకె
దాన మిచ్చుటయు ముం § దటిసంచితమునకే
ఘనముగాఁ జదువుట § కడుపుకొఱకె
తే. యితరకామంబు గోరక § యెల్లవేళ
భక్తి నీయందు నిలుపుట § ముక్తికొఱకె
భూషణవికాస శ్రీధర్మ § పురనివాస
దుష్టసంహార నరసింహ § దురితదూర. 31
సీ. ధరణిలో వేయేండ్లు § తనువు నిల్వఁగఁబోదు
ధన మెప్పటికి శాశ్వ § తంబు గాదు
దారసుతాదులు § తనవెంట రాలేరు
భృత్యులు మృత్యుఁ ద § ప్పింపలేరు

బంధుజాలము తన్ను బ్రతికించుకోలేదు
బలపరాక్రమము మేమి పనికి రాదు
ఘనమైనసకలభాగ్యం బెంత కల్గిన
గోచిమాత్రంబైనఁ గొనుచుఁ బోఁడు
తే. వెఱ్ఱికుక్కలభ్రమ లన్ని విడిచి నిన్ను
భజనచేసెడివారికిఁ బరమసుఖము
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 32

సీ. నరసింహ నాకు దుర్నయములే మెండాయె
సుగుణ మొక్కటి లేదు చూడఁ జనిన
యన్యకాంతలమీఁద నాశ మానఁగలేను
ఒరులక్షేమము చూచి యోర్వలేను
ఇటువంటిదుర్బుద్ధు లిన్ని నా కున్నవి
నేను జేసెడి వన్ని నీచకృతులు
నావంటిపాపిష్ఠనరుని భూలోకానఁ
బుట్టఁ జేసితి వేల భోగిశయన
తే. అబ్జదళనేత్ర నాతండ్రి వైనఫలము
నేరములు గాచి రక్షింపు నీవె దిక్కు
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 33

సీ. ధీరతఁ బరుల నిందింపఁ నేర్చితిఁ గాని
తిన్నగా నినుఁ బ్రస్తుతింపనైతిఁ
బొరుగుకామినులందు బుద్ధి నిల్పితిఁ గాని
నిన్ను సంతతము ధ్యానింపనైతిఁ

కొరికిముచ్చట లైన మురిసి వింటిని గాని
గొంచి నీకథ లాలకించనైతిఁ
కౌతుకంబునఁ బాతకము గడించితిఁ గాని
హెచ్చుపుణ్యము సంగ్రహింపనైతి
తే. నవనిలో నేను జన్మించినందు కేమి
సార్థకము గానరాదాయె స్వల్పమైన
భూమణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహా దురితదూర. 34

సీ. అంత్యకాలమునందు నాయాసమున నిన్నుఁ
దలఁతునో తలఁపనో తలఁతు నిపుడె
నరసింహా నరసింహా నరసింహా లక్ష్మీశ
దానవాంతక కోటిభాను తేజ
గోవింద గోవింద గోవింద సర్వేశ
పన్నగాధిపశాయి పద్మనాభ
మధువైరి మధువైరి మధువైరి లోకేశ
నీలమేఘశరీర నిగమవినుత
తే. ఈవిధంబున నీనామ మిష్టముగను
భజన సేయుచునుందు నాభావమందు
భూమణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహా దురితదూర. 35

సీ. ఆయురారోగ్యపుత్రార్థసంపద లన్ని
గలుగఁ జేసెడిభారకర్త వీవె
చదువు లెన్నగ నేర్పి సభలో గరిష్ఠాధి
కార మొందించెడి ఘనుఁడ వీవె

నడక మంచిది పెట్టి § నరులు మెచ్చెడునట్టి
పేరు రప్పించెడి § పెద్ద వీవె
బలు వైనవైరాగ్య § భక్తి జ్ఞానము నిచ్చి
ముక్తిఁ బొందించెడు § మూర్తి వీవె
తే. అవనిలో మానవుల కన్ని § యాస లిచ్చి
వ్యర్థులను జేసి తెలిపెడి § వాఁడ వీవె
భూషణవికాస శ్రీధర్మ § పురనివాస
దుష్టసంహార నరసింహ § దురితదూర. 36

సీ. కాయ మెంతభయానఁ § గాపాడినం గాని
ధాత్రిలో నది చూడ § దక్కఁబోదు
ఏవేళ నేరోగ § మేమఱిఁగుచునో సత్త్వ
మొందఁగఁజేయు నే § చందమునను
ఔషధంబులు మంచి § వనుభవించినఁ గాని
కర్మ క్షీణం బైనఁ § గాని విడదు
కోటివైద్యులు గుంపు § గూడి వచ్చినఁ గాని
మరణ మయ్యెడివ్యాధి § మాన్ప లేరు
తే. జీవునిప్రయాణకాలంబు § సిద్ధమైన
నిలుచునా దేహ మిం దొక్క § నిమిష మైన
భూషణవికాస శ్రీధర్మ § పురనివాస
దుష్టసంహార నరసింహ § దురితదూర. 37

సీ. జందె మింపుగ వేసి § సంధ్య వార్చిన నేమి
బ్రహ్మ మందక కాఁడు § బ్రాహ్మణుండు
తిరుమణిశ్రీచూర్ణ § గురురేఖ లిడినను
విష్ణు నొందక కాఁడు § వైష్ణవుండు

బూదిని నుదుటను § బూసికొనిన నేమి
శంభు నొందక కాఁడు § శైవజనుఁడు
కాషాయవస్త్రాలు § గట్టి కప్పిన నేమి
యాశ పోవక కాఁడు § యతివరుండు
తే. ఇట్టిలౌకిక వేషాలు § గట్టుకొనిన
గురునిఁ జెందక సన్ముక్తి § దొరకఁబోదు
భూషణవికాస శ్రీధర్మ§పురనివాస
దుష్టసంహార నరసింహ § దురితదూర. 38

సీ. నరసింహ నే నిన్ను § నమ్మినందుకుఁ జాల
నెనరు నాయందుంచు § నెమ్మనమున
నన్నివస్తువులు ని § న్నడిగి వేసట పుట్టె
నింక నైనఁ గటాక్ష § మియ్యవయ్య
సంతసంబున నన్ను § స్వర్గమందే యుంచు
భూమియందే యుంచు § భోగిశయన
నయముగా వైకుంఠ § నగరమందే యుంచు
నరకమందే యుంచు § నళిననాభ
తే. ఎచట నన్నుంచినం గాని § యెపుడు నిన్ను
మఱచిపోకుండ నీనామ § స్మరణ నొసఁగు
భూషణవికాస శ్రీధర్మ § పురనివాస
దుష్టసంహార నరసింహ § దురితదూర. 39

సీ. దేహ మున్నంతకు § మోహసాగరమందు
మునుఁగుచుందురు శుద్ధ § మూఢజనులు
సలలితైశ్వర్యముల్ § శాశ్వతం బనుకొని
మద్భ్రమలను మానఁ § జాల రెవరు

సర్వకాలము మాయ సంసారబద్ధులై
గురునికారుణ్యంబు గోరుకొనరు
జ్ఞానభక్తివిరక్తు లైనపెద్దలఁ జూచి
నిందఁజేయక తాము నిలువలేరు
తే. మత్తులైనట్టిదుర్జాతి మనుజులెల్ల
నిన్నుఁ గనలేరు మొదటికే నీరజాక్ష
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 40
సీ. ఇలలోన నే జన్మ మెత్తినప్పటినుండి
బలు గడించితినయ్య పాతకములు
తెలిసి చేసితిఁ గొన్ని దెలియఁజాలక చేసి
బాధ నొందితి నయ్య పద్మనాభ
అనుభవించెడునప్పు డతిప్రయాసం బంచుఁ
బ్రజలు చెప్పఁగఁ జాల భయము గలిగె
నెగిరిపోవుటకునై యేయుపాయం బైనఁ
జేసి చూత మటన్నఁ జేతఁ గాదు
తే. సూర్యశశినేత్ర నీచాటుఁ జొచ్చినాను
కలుషములు ద్రుంచి నన్నేలు కష్ట మనక
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 41
సీ. తాపసార్చిత నేను పాపకర్ముఁ డటంచు
నాకు వంకలఁ బెట్టఁ బోకుసుమ్మి
నాఁటికి శిక్షలు నాకుఁ జేయుటకంటె
నేఁడు సేయుము నీవు నేస్త మనక

అతిభయంకరులైన యమదూతలకు నన్ను
నొప్పగింపకుమయ్య యురగశయన
నీదాసులను బట్టి నీవు దండింపంగ
వద్దు వద్దన రెంత పెద్దలైనఁ
తే. దండ్రివై నీవు పరపీడ దగులఁజేయ
వాసి గలపేరిక పకీర్తి వచ్చునయ్య
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 42
సీ. ధరణిలోపల నేను దల్లిగర్భమునందుఁ
బుట్టినప్పటినుండి పుణ్య మెఱుఁగ
నేకాదశీవ్రతం బెన్నఁ డుండఁగ లేదు
తీర్థయాత్రలకైనఁ దిరుగలేదు
పారమార్థికమైన పనులు సేయఁగలేదు
భిక్ష మొక్కని కైనఁ బెట్టలేదు
జ్ఞానవంతుల కైనఁ బూని మ్రొక్కఁగలేదు
ఇతరదానము లైన నియ్యలేదు
తే. నళినదళనేత్ర నిన్ను నే నమ్మినాను
జేరి రక్షింపవే నన్ను శీఘ్రముగను
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 43
సీ. అడవిపక్షుల కెవ్వఁ డాహార మిచ్చెను
మృగజాతి కెవ్వఁడు మేఁతఁ బెట్టె
వనచరాదులకు భోజన మెవ్వఁ డిప్పించెఁ
జెట్ల కెవ్వఁడు నీళ్లు చేది పోసె

స్త్రీలగర్భంబున ‡ శిశువు నెవ్వఁడు పెంచె
ఫణుల కెవ్వఁడు పోసెఁ ‡ బరఁగఁ బాలు
మధుపాళి కెవ్వఁడు ‡ మకరంద మొసరించెఁ
బసుల కెవ్వఁ డొసంగెఁ ‡ బచ్చిపూరి
తే. జీవకోట్లను బోషింప ‡ నీవె కాని
వేఱె యొకదాత లేఁడయ్య ‡ వెదకి చూడ
భూషణవికాస శ్రీధర్మ ‡ పురనివాస
దుష్టసంహార నరసింహ ‡ దురితదూర. 44
సీ. దనుజారి నావంటి ‡ దాసజాలము నీకు
కోటిసంఖ్య గలదు ‡ కొదవ లేదు
బంట్లసందడివల్ల ‡ బహుపరాకై నన్ను
మఱచిపోకుము భాగ్య ‡ మహిమచేత
దండిగా భృత్యులు ‡ దగిలి నీ కుండంగ
బక్కబం టేపాటి ‡ పనికి నగును
నీవు మెచ్చెడిపనుల్ ‡ నేను జేయఁగలేని
యింతవృథాజన్మ ‡ మెత్తినాను
తే. భూజనులలోన నే నప్ర ‡ యోజకుఁడను
గనుక నీసత్కటాక్షంబు ‡ గలుగఁ జేయు
భూషణవికాస శ్రీధర్మ ‡ పురనివాస
దుష్టసంహార నరసింహ ‡ దురితదూర. 45
సీ. కమలలోచన నన్నుఁ ‡ గన్నతండ్రివి గాన
నిన్ను నేమఱకుంటి ‡ నేను విడక
యుదరపోషణకునై ‡ యొకరి నే నాశింప
నేర నా కన్నంబు ‡ నీవు నడపు

పెట్టలే నంటివా ƒ పిన్న పెద్దలలోనఁ
దగవు కిప్పుడు దీయఁ ƒ దలఁచినాను
ధనము హారం బైనఁ ƒ దలకిరీటము నమ్మ
కుండలంబులు పైఁడిƒగొలుసు లమ్మ
తే. కొనకు నీశంఖచక్రముల్ ƒ కుదువఁ బెట్టి
గ్రాసము నొసంగి పోషించు ƒ కపట ముడిగి
భూషణవికాస శ్రీధర్మƒపురనివాస
దుష్టసంహార నరసింహ ƒ దురితదూర. 46
సీ. కువలయశ్యామ నీƒకొలువు చేసిననాకు
జీత మెందుకు ముట్టఁ ƒ జెప్పవైతి
మంచిమాటలచేతఁ ƒ గొంచె మియ్యఁగ లేవు
కలహ మా నిఁకఁ జుమ్మి ƒ ఖండితముగ
నీవు సాధువు గాన ƒ నింతపర్యంతంబు
చనవుచే నిన్నాళ్లు ƒ జరుపవలసె
నిఁక నే సహింప నీ ƒ విపుడు న న్నైన
శిక్ష చేసినఁ జేయు ƒ సిద్ధ మయితి
తే. నేఁడు కరుణింప కుంటివా ƒ నిశ్చయముగఁ
దెగఁబడితిఁ జూడు నీతోడ ƒ జగడమునకు
భూషణవికాస శ్రీధర్మƒపురనివాస
దుష్టసంహార నరసింహ ƒ దురితదూర. 47
సీ. హరి నీకుఁ బర్యంక ƒ మైన శేషుఁడు చాలఁ
బవనము భక్షించి ƒ బ్రతుకుచుండు
ననువుగా నీకు వాƒహన మైనఖగరాజు
గొప్పపామును నోటఁ ƒ గొఱుకుచుండు

అదిగాక నీభార్య యైనలక్ష్మీదేవి
దినము పేరంటంబు దిరుగుచుండ్రు
నిన్ను భక్తులు పిల్చి నిత్యపూజలు చేసి
ప్రేమఁ బక్వాన్నముల్ పెట్టుచుండ
తే. స్వస్థముగ మీకు గ్రాసముల్ జరుగుచుండఁ
గాను నీచేతి దొక్కటైనఁ గాదు వ్యయము
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 48

సీ. పుండరీకాక్ష నా రెండుకన్నులతోడ
నిన్నుఁ జూచెడిభాగ్య మెన్నఁడయ్య
వాసిగా నామనోవాంఛ దీరెడునట్లు
సొగసుగా నీరూపుఁ జూపవయ్య
పాపకర్మునికంటఁ బడకపోవుద మంచుఁ
బరుషమైనప్రతిజ్ఞ వట్టినావ
వసుధలోఁ బతితపావనుఁడ వీ వంచు నేఁ
బుణ్యవంతులనోటఁ బొగడ వింటి
తే. నేమిటికి విస్తరించె నీ కింతకీర్తి
ద్రోహినైనను నా కీవు దొరకరాదె
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 49

సీ. పచ్చిచర్మపుఁదిత్తి పస లేదు దేహంబు
లోపల నంతట రోయ రోఁత
నరములు శల్యముల్ నవరంధ్రములు రక్త.
మాంసంబు కండలు మైలతిత్తి

బలువైనయొండవానల కోర్వ దింతైనఁ
దాళలే దాఁకలి దాహములకు
సకలరోగములకు సంస్థానమై యుండు
నిలువ దస్థిరమైన నీటిబుగ్గ
తే. బొందిలోనుండి ప్రాణముల్ పోయినంతఁ
గాటికే కాని కొఱగాదు గవ్వకైన
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 50

సీ. బలురోగములకు నీపాదతీర్థమె కాని
వలపుమందులు నాకు వలదు వలదు
చెలిమి సేయుచు నీకు సేవఁ జేసెదఁ గాని
నీదాసకోటిలో నిలుపవయ్య
గ్రహభయంబునకుఁ జక్రము దలంచెదఁ గాని
ఘోరరక్షలు గట్టఁ గోరనయ్య
పాముకాటున నిన్ను భజనఁ జేసెదఁ గాని
దానిమంత్రము నేను దలఁపనయ్య
తే. దొరకితివి నాకు దండివైద్యుఁడవు నీవు
వేయికష్టాలు వచ్చినన్ వెఱవనయ్య
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 51

సీ. కూటికోసరము నేఁ గొఱగానిజనులచేఁ
బలుగద్దరింపులు పడఁగవలసె
దారసుతభ్రమ దగిలియుండఁగఁ గదా
దేశదేశము లెల్లఁ దిరుగవలసెఁ

పెనుదరిద్రత పైని * పెనఁగియుండఁగఁ గదా
చేరి నీచులసేవ * చేయవలసె.
నభిమానములు మది * నంటియుండఁగఁగదా
పరులఁ జూచిన భీతి * పడఁగవలసె

తే. నిటులు సంసారవారాశి * నీఁదలేక
వేయివిధముల నిన్ను నే * వేఁడుకొంటి
భూషణవికాస శ్రీధర్మ * పురనివాస
దుష్టసంహార నరసింహ * దురితదూర. 52

సీ. సాధుసజ్జనులతో * జగడ మాడినఁ గీడు
కవులతో వైరంబు * గాంచఁ గీడు
పరమదీనులఁ జిక్కఁ * బట్టి కొట్టినఁ గీడు
భిక్షుకులను దుఃఖ * పెట్టఁ గీడు
నిఱుపేదలను జూచి * నిందఁ జేసినఁ గీడు
పుణ్యవంతులఁ దిట్టఁ * బొసఁగుఁ గీడు
సద్భక్తులను దిర * స్కార మాడినఁ గీడు
గురునిద్రవ్యము దోచు * కొనినఁ గీడు

తే. దుష్టకార్యము లొనరించు * దుర్జనులకు
ఘనతరంబైన నరకంబు * గట్టిముల్లె
భూషణవికాస శ్రీధర్మ * పురనివాస
దుష్టసంహార నరసింహ * దురితదూర. 53

సీ. పరులద్రవ్యముమీఁద * భ్రాంతి నొందినవాఁడు
పరకాంతల కపేక్ష * పడెడువాఁడు
అర్థులవిత్తంబు * లపహరించెడువాఁడు
దాన మియ్యంగ వ * ద్దనెడువాఁడు

సభలలోపల నిల్చి చాడి చెప్పెడివాఁడు
పక్షపువాక్యంబు పలుకువాఁడు
విష్ణుదాసులఁ జూచి వెక్కిరించెడువాఁడు
ధర్మసాధులఁ దిట్టఁ దలఁచువాఁడు
తే. ప్రజల జంతుల హింసించు పాతకుండు
కాలకింకరగదలచేఁ గష్టమొందు
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహా దురితదూర. 54

సీ. నరసింహా నాతండ్రి నన్నేలు నన్నేలు
కామితార్థము లిచ్చి కావు కావు
దైత్యసంహార చాల దయ యుంచు దయ యుంచు
దీనపోషక నీవె దిక్కు దిక్కు
రత్నభూషితవక్ష రక్షించు రక్షించు
భువనరక్షక నన్నుఁ బ్రోవు ప్రోవు
నాగకోటిసురూప మన్నించు మన్నించు
పద్మలోచన చేయి పట్టు పట్టు
తే. సురవినుత నేను నీచాటుఁ జొచ్చినాను
నా మొఱాలించి కడతేర్చు నాగశయన
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహా దురితదూర. 55

సీ. నీభక్తులను గనుల్ నిండఁ జూచియు రెండు
చేతుల జోహారు సేయువాఁడు
నేర్పుతో నెవ్వరైన నీకథల్ చెప్పంగ
వినయమందుచుఁ జాల వినెడువాఁడు

తనగృహంబునకు నీ దాసులు రాఁ జూచి
పీఁటపైఁ గూర్చుండఁ బెట్టువాఁడు
నీసేవకులజాతి నీతు లెన్నక చాల
దాసోహ మని చేరఁ దలఁచువాఁడు

తే. పరమభక్తుండు ధన్యుండు భాను తేజ
వానిఁ గనుఁగొన్నఁ బుణ్యంబు వసుధలోన
భూషణవికాస శ్రీధర్మ పురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 56

సీ. పంజరంబునఁ గాకి పక్షి నుంచిన లెస్స
పలుకునే వింతైన చిలుకవలెను
గార్దభంబును దెచ్చి కళ్లె మింపుగ వేయఁ
దిరుగునే గుఱ్ఱంబు తీరుగాను
ఎనుపపోతును మావటీఁడు శిక్షించిన
నడచునే మదవారణంబువలెను
పెద్దపిట్టను మేఁతఁ బెట్టి పెంచినఁ గ్రొవ్వి
సాగునే వేఁటాడు డేగవలెను

తే. కుజనులను దెచ్చి నీసేవ కొఱకుఁ బెట్ట
వాంఛతోఁ జేతురే భక్తవరులవలెను
భూషణవికాస శ్రీధర్మ పురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 57

సీ. నిగమాదిశాస్త్రముల్ నేర్చినద్విజుఁడైన
యజ్ఞకర్తగు సోమయాజి యైన
ధరణిలోపలఁ బ్రభాతస్నానపరుఁడైన
నిత్యసత్కర్మాది నిరతుఁడైన

నుపవాసనియమంబు లొందుసజ్జనుఁ డైనఁ
గావివస్త్రము గట్టుఘనుఁడె యైనఁ
దండి షోడశమహాదానపరుం డైన
సకలయాత్రలు సల్పు సరసుఁ డైన
తే. గర్వమునఁ గష్టపడి నిన్నుఁ గానకున్న
మోక్షసామ్రాజ్య మొందఁడు మోహనాంగ
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహా దురితదూర. 58

సీ. పక్షివాహన నేను బ్రతికినన్నిదినాలు
కొంచెగాండ్రను గూడి కుమతి నైతి
నన్నవస్త్రము లిచ్చి యాదరింపుము నన్నుఁ
గన్నతండ్రివి నీవె కమలనాభ
మరణ మయ్యెడినాఁడు మమతతో నీయొద్ది
బంట్లఁ దోలుము ముందు బ్రహ్మజనక
యినజభటావళి యీడ్చుక పోకుండఁ
గరుణతో నాయొద్దఁ గావ లుంచు
తే. కొనకు నీసన్నిధికిఁ బిల్చుకొనియు నీకు
సేవకునిఁ జేసికొనవయ్య శేషశయన
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహా దురితదూర. 59

సీ. నీకు దాసుఁడ నంటి నిన్ను నమ్మికయుంటిఁ
గాన నాపై నేఁడు కరుణఁ జూడు
దోసి లొగ్గితి నీకు ద్రోహ మెన్నఁగఁబోకు
పద్మలోచన నేను బరుఁడఁ గాను

భక్తి నీపై నుంచి భజనఁ జేసెదఁ గాని
పరుల వేఁడను జుమ్ము వరము లిమ్ము
దండిదాతవు నీవు తడవు సేయక కావు
ఘోరపాతకరాశి గొట్టివైచి
తే. శీఘ్రముగఁ గోర్కు లీడేర్చు చింత దీర్చు
నిరతముగ నన్నుఁ బోషించు నెనరు నుంచు
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 60

సీ. విద్య నేర్చితి నంచు విఱ్ఱవీఁగఁగ లేదు
భాగ్యవంతుఁడ నంచుఁ బలుక లేదు
ద్రవ్యవంతుఁడ నంచుఁ దఱచు నిక్కఁగ లేదు
నేను దాత నటంచు నెఱప లేదు
పుత్రవంతుఁడ నంచుఁ బొంగుచుండఁగ లేదు
భృత్యవంతుఁడ నంచుఁ బొగడ లేదు
శౌర్యవంతుఁడ నంచు సంతసింపఁగ లేదు
కార్యవంతుఁడ నంచుఁ గడప లేదు
తే. నలుగురికి మెప్పుగానైన నడవ లేదు
నళినదళనేత్ర నిన్ను నే నమ్మినాను
భూషణవికాస శ్రీధర్మ పురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 61

సీ. అతిలోభులను భిక్ష యడుగఁ బోవుట రోఁత
తనద్రవ్య మొకరింట దాఁచ రోఁత
గుణహీనుఁ డగువాని కొలువు గొల్చుట రోఁత
యొరులపంచల క్రింద నుంట రోఁత

భాగ్యవంతునితోడఁ । బంతమాడుట రోఁత
గుఱి లేనిబంధులఁ । గూడ రోఁత
నాదాయములు లేక । యప్పు దీయుట రోఁత
జారచోరులఁ గూడి । చనుట రోఁత
తే. యాదిలక్ష్మీశ నీబంటు । నైతినయ్య
యింక నెడఁబాసి జన్మంబు । నెత్త రోఁత
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ । దురితదూర. 62

సీ. వెఱ్ఱివానికి నేల । వేదాక్షరంబులు
మోటువానికి మంచి । పాట లేల
పసులకాపరి కేల । పరతత్త్వబోధలు
విటకాని కేలపో । విష్ణుకథలు
వదరుశుంఠల కేల । వ్రాఁతపుస్తకములు
తిరుగుద్రిమ్మరి కేల । దేవపూజ
ద్రవ్యలోభికి నేల । దాతృత్వగుణములు
దొంగబంటుకు మంచి । సంగ తేల
తే. క్రూరజనులకు నీమీఁద । గోష్ఠి యేల
ద్రోహిపాపాత్ములకు దయా । దుఃఖ మేల
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ । దురితదూర. 63

సీ. నాతండ్రి నాదాత । నాయిష్టదైవమా
నన్ను మన్నన సేయు । నారసింహ
దయ యుంచు నామీఁదఁ । దప్పు లన్ని క్షమించు
నిగమగోచర నాకు । నీవె దిక్కు

నే దురాత్ముఁడ నంచు నీమనంబునఁ గోప
గింపఁబోకుము స్వామి యెంతకైన
ముక్తిదాయక నీకు మ్రొక్కినందుకు నన్నుఁ
గరుణించి రక్షించు కమలనాభ
తే. దండిదొర వంచు నీవెంటఁ దగిలినాను
నేఁడు ప్రత్యక్షమై నన్ను నిర్వహింపు
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 64

సీ. వేమఱు నీకథల్ వినుచు నుండెడువాఁడు
పరులముచ్చటమీఁద భ్రాంతిపడఁడు
అగణితంబుగ నిన్నుఁ బొగడ నేర్చినవాఁడు
చెడ్డమాటలు నోటఁ జెప్పఁబోఁడు
ఆసక్తిచేత నిన్ననుసరించెడివాఁడు
ధనమదాంధుల వెంటఁ దగులఁబోఁడు
సంతసంబున నిన్ను స్మరణఁ జేసెడివాఁడు
చెలఁగి నీచుల పేరు దలఁపఁబోఁడు
తే. నిన్ను నమ్మినభక్తుండు నిశ్చయముగఁ
గోరి చిల్లరదైవాలఁ గొల్వఁబోఁడు
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 65

సీ. నేనెంత వేఁడిన నీ కేల దయ రాదు
పలుమాఱు పిలిచినఁ బలుక వేమి
పలికిన నీ కున్నపద వేమిపోవు నీ
మోమైనఁ బొడచూప వేమి నాకు

శరణుఁ జొచ్చినవాని సవరింపవలెఁ గాక
పరిహరించుట నీకు బిరుదు గాదు
నీదాసులను నీవె నిర్వహింపక యున్నఁ
బరు లెవ్వ రగుదురు పంకజాక్ష
తే. దాత దైవంబు తల్లియుఁ దండ్రి నీవె
నమ్మియున్నాను నీపాదనలినములను
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 66
సీ. వేదముల్ చదివెడు విప్రవర్యుం డైన
రణము సాధించెడు రాజె యైన
వర్తకకృషికుఁడౌ వైశ్యముఖ్యుం డైనఁ
బరిచరించెడి శూద్రవర్యుఁ డైన
మెచ్చుఖడ్గముఁ బట్టి మెఱయుమ్లేచ్ఛుం డైనఁ
బ్రజల కక్కఱపడు రజకుఁ డైన
చర్మ మమ్మెడిహీన చండాలనరుఁ డైన
నీమహీతలమందు నెవ్వఁ డైన
తే. నిన్నుఁ గొనియాడుచుండెనా నిశ్చయముగ
వాఁడు మోక్షాధికారి యీ వసుధలోన
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 67
సీ. సకలవిద్యలు నేర్చి సభ జయింపఁగవచ్చుఁ
శూరుఁ డై రణమందుఁ బోరవచ్చు
రాజరా జై పుట్టి రాజ్య మేలఁగవచ్చు
హేమగోదానంబు లియ్యవచ్చు

గగనమందున్న చుక్కల నెంచుకొనవచ్చు
జీవరాసుల పేళ్లు చెప్పవచ్చు
నష్టాంగయోగమ్ము లభ్యసింపఁగవచ్చు
మేఁకరీతిగ నాకు మెసవవచ్చుఁ
తే. దామరసగర్భహరపురందరుల కైన
నిన్ను వర్ణింపఁ దరమానె నీరజాక్ష
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 68
సీ. నరసింహ నీవంటి దొరను సంపాదించి
కుమతిమానవుల నేఁ గొల్వఁజాల
నెక్కుడైశ్వర్యంబు లియ్యలేకున్నను
బొట్టకుమాత్రమే పోయరాదె
ఘనముగా దిది నీకు కలవునఁ బోషింపఁ
గష్ట మెంతటిస్వల్పకార్య మయ్య
పెట్టఁజాలక యేల భిక్ష మెత్తించెదు
నన్ను బీదను జేసి నావదేమి
తే. అమల కమలాక్ష నే నిట్లు శ్రమపడంగఁ
గన్నులకుఁ బండుగై నీకుఁ గానఁబడునె
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 69
సీ. వనజాతనాభ నీవంకఁ జేరితి నేను
గట్టిగా ననుఁ గావు కావు మనుచు
వచ్చినందుకు వేగ వరము లియ్యక కాని
లేవఁబోయిన నిన్ను లేవనియ్యఁ

కూర్చుండఁబెట్టి నీ | కొంగు గట్టిగఁ బట్టి
పుచ్చుకొందును జూడు | భోగిశయన
యీవేళ నీకడ్డ | మెవరు వచ్చినఁ గాని
వారికైనను లొంగి | వడకఁబోను
తే. గోపగాఁడను నీవు నా | గుణము తెలిసి
యిప్పుడే నన్ను రక్షించి | యేలుకొమ్ము
భూషణవికాస శ్రీధర్మ | పురనివాస
దుష్టసంహార నరసింహ | దురితదూర. 70
సీ. ప్రహ్లాదుఁ డేపాటి | పైఁడి కానుక యిచ్చె
మదగజం బెన్నిచ్చె | మౌక్తికములు
నారదుం డెన్నిచ్చె | నగలు రత్నంబు ల
హల్య నీ కేయగ్ర | హార మిచ్చె
నుడుత నీ కేపాటి | యూడిగంబులు చేసె
ఘనవిభీషణుఁ డేమి | కట్న మిచ్చె
బంచపాండవు లేమి | లంచ మిచ్చిరి నీకు
ద్రౌపది నీ కెంత | ద్రవ్య మిచ్చెఁ
తే. నీకు వీ రంద రైనట్లు | నేను గానొ
యెందు కని నన్ను రక్షింప | విందువదన
భూషణవికాస శ్రీధర్మ | పురనివాస
దుష్టసంహార నరసింహ | దురితదూర. 71
సీ. వాంఛతో బలిచక్ర | వర్తి దగ్గఱఁ జేరి
బిచ్చ మెత్తితి వేల | బిడియపడక
యడవిలో శబరి ది | య్యనిఫలా లందియ్యఁ
జేతు లొగ్గితి వేల | సిగ్గుపడక

వేడ్కతో వేవేగ ✽ విదురునింటికి నేఁగి
విందు గొంటి వ దేమి ✽ వెలితిపడక
అడుకు లల్పము కుచేలుఁడు గణించుక తేర
బొక్కసాగితి వేల ✽ లెక్కగొనక
తే. భక్తులకు నీవు పెట్టుట ✽ భాగ్య మౌను
వారి కాసించితివి తిండిపోతుఁడ వగుచు
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ ✽ దురితదూర. 72

సీ. స్తంభమం దుదయించి ✽ దానవేంద్రునిఁ ద్రుంచి
కరుణతోఁ బ్రహ్లాదుఁ ✽ గాచినావు
మకరిచేఁ జిక్కి సామజము దుఃఖింపఁగఁ
గృప యుంచి వేగ ✽ రక్షించినావు
శరణంచు నావిభీషణుఁడు నీచాటున
వచ్చినప్పుడె లంక ✽ నిచ్చినావు
ఆకుచేలుఁడు చేరెఁడటుకు లర్పించిన
బహుసంపదల నిచ్చి ✽ పంపినావు
తే. వారివలె నన్నుఁ బోషింప ✽ వశము గాదె
యంతవలపక్ష మేల శ్రీకాంత నీకు
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ ✽ దురితదూర. 73

సీ. వ్యాసుఁ డేకులమందు ✽ వాసిగా జన్మించె
విదురుఁ డేకులమందు ✽ వృద్ధిఁ బొందెఁ
గర్ణుఁ డేకులమందు ✽ ఘనముగా వర్ధిల్లె
నావసిష్ఠుం డెట ✽ నవతరించె.

నింపుగా వాల్మీకి యేకులంబున హెచ్చె
గుహుఁ డనుపుణ్యుఁ డేకులమువాఁడు
శ్రీశుకుఁ డెచ్చోటఁ జెలఁగి జన్మించెను
శబరి యేకులమందు జన్మ మొందె
తే. నేకులంబున వీ రింద ఱెచ్చినారు
నీకృపాపాత్రులకు జాతినీతు లేల
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 74

సీ. వసుధాస్థలంబున వర్ణహీనుఁడు గాని
బహుళదురాచారపరుఁడు గాని
తడసి కా సియ్యనిధర్మశూన్యుఁడు గాని
చదువు నేరనిమూఢజనుఁడు గాని
సకలమానవులు మెచ్చనికృతఘ్నుఁడు గాని
చూడ సొంపును లేనిశుంఠ గాని
అప్రతిష్ఠలకు లోనైనదీనుఁడు గాని
మొదటి కే మెఱుఁగనిమోటు గా
తే. ప్రతిదినము నీదుభజనచేఁ బరఁగునట్టి
వాని కేవంక లేదయ్య వచ్చు ముక్తి
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 75

సీ. ఇభకుంభములమీఁది కెగిరెడిసింగంబు
ముట్టునే కుఱుచైనమూషికమును
వనచూతపత్రముల్ నమలుచున్నపికంబు
గొఱుకునే జిల్లేడుకొనలు నోట

సరవిందమకరంద ✽ మనుభవించెడి తేఁటి
పోవునే పల్లేరు✽పూలకడకు
లలిత మైనరసాల✽ఫలముఁ గోరెడిచిల్క
మెసవునే భ్రమత ను✽మ్మెత్తకాయ
తే. నిలను నీకీర్తనలు పాడ ✽ నేర్చినతఁడు
పరులకీర్తనఁ బాడునే ✽ యరసి చూడ
భూషణవికాస శ్రీధర్మ✽పురనివాస
దుష్టసంహార నరసింహ ✽ దురితదూర. 76
సీ. సర్వేశ నీపాద✽సరసిజద్వయమందుఁ
జిత్త ముంచఁగలేను ✽ జెదరకుండ
నీ వైన దయ యుంచి ✽ నిలిచి యుండెడునట్లు
చేసి నన్నిపు డేలు ✽ సేవకుఁడను
వనజలోచన నేను ✽ వట్టిమూర్ఖుఁడఁ జుమ్మి
నీస్వరూపముఁ జూడ ✽ నేర్పు వేగ
తనకుమారున కుగ్గు ✽ తల్లి పోసినయట్లు
భక్తిమార్గం బను✽పాలు పోసి
తే. ప్రేమతో నన్నుఁ బోషించి ✽ పెంచుకొనుము
ఘనత కెక్కించు నీదాస✽గణములోన
భూషణవికాస శ్రీధర్మ✽పురనివాస
దుష్టసంహార నరసింహ ✽ దురితదూర. 77
సీ. జీమూతవర్ణ నీ✽మోముతో సరి రాక
కమలారి యతికళం✽కమునఁ బడియె
సాగ సైననీనేత్ర✽యుగముతో సరి రాక
నళినబృందము నీళ్ల✽నడుమఁ జేరెఁ

గరిరాజవరద నీగళముతో సరి రాక
పెద్దశంఖము బొబ్బ పెట్టఁ దొడఁగె
శ్రీపతి నీదివ్యరూపులో సరి రాక
పుష్పబాణుఁడు నీకుఁ బుత్రుఁ డయ్యె
తే. నిందిరాదేవి నిన్ను మోహించి విడక
నీకుఁ బట్టమహిషి యయ్యె నిశ్చయముగ
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 78

సీ. హరిదాసులను నింద లాడకుండినఁ జాలు
సకలగ్రంథమ్ములుఁ జదివినట్లు
భిక్ష యియ్యంగఁ దప్పింపకుండినఁ జాలుఁ
జేముట్టి దానంబు చేసినట్లు
మించి సజ్జనుల వంచించకుండినఁ జాలు
నింపుగా బహుమాన మిచ్చినట్లు
దేవాగ్రహారముల్ దీయకుండినఁ జాలుఁ
గనకకంబపుగుళ్లు గట్టినట్లు
తే. ఒకనివర్షాశనము ముంచకున్నఁ జాలుఁ
బేరుకీర్తిగ సత్రముల్ పెట్టినట్లు
భూషణవికాశ శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 79

సీ. ఇహలోకసౌఖ్యమ్ము లిచ్ఛగించెద మన్న
దేహ మెప్పటికిఁ దా స్థిరత నొంద
దాయుష్య మున్నపర్యంతము పటుతయు
నొక్కతీరున నుండ దుర్విలోన

బాల్యయౌవనదుర్బలవార్ధకము లను
మూఁటిలో మునిఁగెడి | ముఱికికొంప
భ్రాంతితో దీనిఁ గా | పాడుద మనుకొన్నఁ
గాలమృత్యువుచేతఁ | గోలుపోవు
తే. నమ్మరా దయ్య యిది మాయ | నాటకంబు
జన్మ మిఁక నొల్ల నన్నేలు | జలజనాభ
భూషణవికాస శ్రీధర్మ | పురనివాస
దుష్టసంహార నరసింహ | దురితదూర. 80

సీ. వదనంబు నీనామ | భజనఁ గోరుచు నుండు
జిహ్వ నీకీర్తనల్ | సేయఁ గోరు
హస్తయుగ్మంబు ని | న్నర్చింపఁ గోరును
గర్ణముల్ నీమీఁది | కథలు గోరుఁ
దనువు నీసేవయే | ఘనముగాఁ గోరును
నయనముల్ నీదర్శ | నంబు గోరు
మూర్ధము నీపద | మ్ముల మ్రొక్కఁగాఁ గోరు
నాత్మ నీదై యుండు | నరసి చూడ
తే. స్వప్నమున నైన నేవేళ | సంతతమును
బుద్ధి నీపాదములయందుఁ | బొందియుండు
భూషణవికాస శ్రీధర్మ | పురనివాస
దుష్టసంహార నరసింహ | దురితదూర. 81

సీ. పద్మాక్ష మమతచేఁ | బరము నందెద మంచు
విఱ్ఱవీఁగెద మయ్య | వెఱ్ఱి పట్టి
మాస్వతంత్రం బైన | మదము గండ్లకుఁ గప్పి
మొగము పట్టదు కామ | మోహమునను

బ్రహ్మదేవుం డైనఁ । బైఁడిదేహము గల్గఁ
జేసివేయక మమ్ముఁ । జెఱిచె నతఁడు
తుచ్ఛ మైనటువంటి । తోలెమ్ముకలతోడి
ముఱికిచెత్తలు చేర్చి । మూట కట్టె
తే. నీశరీరాలు పడిపోవు । టెఱుఁగ కేము
కాముకుల మైతి మిఁక మిమ్ముఁ । గాన లేము
భూషణవికాస శ్రీధర్మ । పురనివాస
దుష్టసంహార నరసింహ । దురితదూర. 82

సీ. గరుడవాహన దివ్య । కౌస్తుభాలంకార
రవికోటితేజ సా । రంగవదన
మణిగణాన్వితహేమ । ముకుటాభరణ చారు
మకరకుండల లస । న్మందహాస
కాంచనాంబర రత్న । కాంచీవిభూషిత
సురవరార్చిత చంద్ర । సూర్యనయన
కమలనాభ ముకుంద । గంగాధర స్తుత
రాక్షసాంతక నాగ । రాజశయన
తే. పతితపావన లక్ష్మీశ । బ్రహ్మజనక
భక్తవత్సల సర్వేశ । పరమపురుష
భూషణవికాస శ్రీధర్మ । పురనివాస
దుష్టసంహార నరసింహ । దురితదూర. 83

సీ. పలుమాఱు దశరూప । ములు ధరించితి వేల
యేకరూపముఁ బొంద । వేల నీవు
నయమున క్షీరాబ్ధి । నడుమఁ జేరితి వేల
రత్నకాంచనమంది । రములు లేవె

పన్నగేంద్రునిమీఁదఁ * బవ్వళించితి వేల
జలతారుపట్టెమంచములు లేవె
తెక్కలు గలపక్షి * నెక్కసాగితి వేల
గజతురంగాందోళికములు లేవె
తే. వనజలోచన యిటువంటి * వైభవములు
సాగనుగా నీకుఁ దోఁచెనో * సుందరాంగ
భూషణవికాస శ్రీధర్మ * పురనివాస
దుష్టసంహార నరసింహ * దురితదూర. ౨౪
సీ. తిరుపతిస్థలమందుఁ * దిన్నగా నే నున్న
వేంకటేశుఁడు మేఁత * వేయలేఁడో
పురుషోత్తమమునకుఁ * బోయినంజాలు జ
గన్నాథుఁ డన్నంబుఁ * గడపలేఁడో
శ్రీరంగమునకు నేఁ * జేరఁబోయినఁ జాలు
స్వామి గ్రాసముఁ బెట్టి * సాఁకలేఁడో
కాంచీపురములోనఁ * గదిసి నేఁ గొలువున్నఁ
గరివరదుఁడు పొట్ట * గడపలేఁడో
తే. యెందుఁ బోవక నేను నీ * మందిరమున
నిలిచితిని నీకు నామీఁద * నెనరు లేదు
భూషణవికాస శ్రీధర్మ * పురనివాస
దుష్టసంహార నరసింహ * దురితదూర. ౨౫
సీ. తార్క్ష్యవాహన నీవు * దండిదాత వటంచుఁ
గోరి వేడుక నిన్నుఁ * గొల్వ వచ్చి
యర్థిమార్గమును నే * ననుసరించితినయ్య
లా నెనుబది నాల్గు * లక్షలైన

వేషముల్ వేసి నా¦విద్యాప్రగల్భతఁ
జూపసాగితి నీకు ¦ సుందరాంగ
యాశంత మైన నే ¦ నడుగ వచ్చిన దిచ్చి
వాంఛఁ దీర్పుము నీల¦వర్ణ వేగ
తే. నీకు నావిద్య హర్షంబు ¦ గాక యున్న
తేప తేపకు వేషముల్ ¦ దేకు మనుము
భూషణవికాస శ్రీధర్మ¦పురనివాస
దుష్టసంహార నరసింహ ¦ దురితదూర. 86

సీ. అమరేంద్రవినుత నే ¦ నతిదురాత్ముఁడ నంచుఁ
గలలోన నైనను ¦ గనులఁ బడవు
నీవు ప్రత్యక్షమై ¦ నిలువకుండిన మాన
దొడ్డగా నొకయుక్తి ¦ దొరకె నయ్య
గట్టికొయ్యను దెచ్చి ¦ ఘనముగా ఖండించి
నీస్వరూపము చేసి ¦ నిలుపుకొంచు
ధూపదీపము లిచ్చి ¦ తులసితోఁ బూజించి
నిత్యనైవేద్యముల్ ¦ నేమముగను
తే. నడుపుచును నిన్నుఁ గొలిచెద ¦ నమ్మి బుద్ధి
నీప్రపంచంబు గలిగె నా ¦ కింతె చాలు
భూషణవికాస శ్రీధర్మ¦పురనివాస
దుష్టసంహార నరసింహ ¦ దురితదూర. 87

సీ. భువనేశ గోవింద ¦ రవికోటిసంకాశ
పక్షివాహన భక్త¦పారిజాత
యంభోజభవరుద్ర¦జంభారిసన్నుత
సామగానవిలోల ¦ సారసాక్ష

వనధిగంభీర శ్రీవత్సకౌస్తుభవక్ష
శంఖచక్రగదాసిశార్ఙ్గహస్త
దీనరక్షక వాసుదేవ దైత్యవినాశ
నారదార్చిత దివ్యనాగశయన
తే. చారునవరత్న కుండలశ్రవణయుగళ
విబుధవందితపాదాబ్జ విశ్వరూప
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 88

సీ. నాగేంద్రశయన నీనామమాధుర్యంబు
మూఁడుకన్నులసాంబమూర్తి కెఱుక
పంకజాతాక్ష నీబలపరాక్రమ మెల్ల
భారతీపతి యైనబ్రహ్మ కెఱుక
మధుకైటభారి నీమాయాసమర్థత
వసుధలో బలిచక్రవర్తి కెఱుక
పరమాత్మ నీ దగుపక్షపాతిత్వంబు
దశశతాక్షులపురందరుని కెఱుక
తే. వీరి కెఱుక గానీకథల్ వింత లెల్ల
నరుల కెఱుక కష్ట నెవ్వరైన నవ్విపోరె
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 89

సీ. అందఱు తేమైన నిన్నడుగవచ్చెద రంచు
క్షీరసాగరమందుఁ జేరినావు
నీచుట్టు సేవకుల్ నిలువ కుండుటకునై
భయదసర్పముమీఁదఁ బండినావు

భక్తబృందము వెంటఁబడి చరించెద రంచు
నెగసి పోయెడిపక్షి నెక్కినావు
దాసులు నీద్వార మాసింప కుంటకు
మంచియోధుల కావ లుంచినావు
తే. లావు గలవాఁడ వైతి వేలాగు నేను
నిన్నుఁ జూతును నాతండ్రి నీరజాక్ష
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 90
సీ. నీకథల్ చెవులలో సోఁకుట మొదలుగాఁ
బులకాంకురము మేనఁ బుట్టువాఁడు
నయ మైననీదివ్యనామకీర్తనలోన
మగ్నుఁడై దేహంబు మఱచువాఁడు
ఫాలంబుతో నీదుపాదయుగ్మమునకుఁ
బ్రేమతో దండ మర్పించువాఁడు
హా పుండరీకాక్ష హా రామ హరి యంచు
వేడ్కతోఁ గేకలు వేయువాఁడు
తే. చిత్తకమలంబునను నిన్నుఁ జేర్చువాఁడు
నీదులోకమునం దుండు నీరజాక్ష
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 91
సీ. నిగమగోచర నేను నీకు మె ప్పగునట్లు
లెస్సగాఁ బూజింపలేను జుమ్మి
నాకుఁ దోఁచినభూషణములు పెట్టెద నన్నఁ
గౌస్తుభమణి నీకుఁ గలదు ముందె

భక్ష్యభోజ్యముల నర్పణముఁ జేసెద నన్న
నీవు పెట్టితి సుధ నిర్జరులకుఁ
గలిమికొద్దిగఁ గానుకల నొసంగెద నన్న
భార్గవీదేవి నీ భార్య యయ్యె
తే. నన్ని గలవాఁడ వఖిలలోకాధిపతివి
నీకు సొమ్ములు పెట్ట నే నెంతవాఁడ
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 92
సీ. నవసరోజదళాక్ష నన్నుఁ బోషించెడు
దాతవు నీ వంచు ధైర్యపడితి
నామనంబున నిన్ను నమ్మినందుకుఁ దండ్రి
మేలు నా కొనరింపు నీలదేహ
భళిభళీ నీయంత ప్రభువు నెక్కడఁ జూడఁ
బుడమిలో నీపేరు పొగడ వచ్చు
ముందు చేసిన పాపమును నశింపఁగఁ జేసి
నిర్వహింపుము నన్ను నేర్పుతోడఁ
తే. బరమసంతోష మాయె నా ప్రాణములకు
నీఋణము దీర్చుకొన నేర నీరజాక్ష
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 93
సీ. ఫణులపుట్టలమీఁదఁ బవ్వళించినయట్లు
పులులచోటులఁ జేరఁబోయినట్లు
మకరివర్గం బున్నమడుఁగుఁ జొచ్చినయట్లు
గంగదాపున నిల్లుగట్టినట్లు

చెదలభూమిని జాఁప చేరఁ బఱచినట్లు
ఓటిబిందెలఁ బాల నునుచినట్లు
వెఱ్ఱివానికి బహువిత్త మిచ్చినయట్లు
కమ్మగుడిసె మందుఁ గాల్చినట్లు
తే. స్వామి నీభక్తవరులు దుర్జనులతోడఁ
జెలిమిఁ జేసినయట్లైనఁ జేటు వచ్చు
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 94
సీ. దనుజసంహార చక్రధర నీకు దండంబు
లిందిరాధిప నీకు వందనంబు
పతితపావన నీకు బహునమస్కారముల్
నీరజాతదళాక్ష నీకు శరణు
వాసవార్చిత మేఘవర్ణ నీకు శుభంబు
మందరధర నీకు మంగళంబు
కంబుకంధర శార్ఙ్గకర నీకు భద్రంబు
దీనరక్షక నీకు దిగ్విజయము
తే. సకలవైభవములు నీకు సార్వభౌమ
నిత్యకల్యాణములు నగు నీకు నెపుడు
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 95
సీ. మత్స్యావతారమై మడుఁగులోపలఁ జొచ్చి
సోమకాసురుఁ ద్రుంచి చోద్యముగను
దెచ్చి వేదము లెల్ల దేవభూసురులకు
మెచ్చి యిచ్చితి నీవు మేలు నొంద

నావేదముల నియ్య నాచారనిష్ఠల
ననుభవించుచు నుండి రవనిసురులు
సకలపాపంబులు సమసిపోవ నటంచు
మనుజు లందఱు నీదుమహిమఁ దెలిసి
తే. యుందు రిటువంటివారు నీయునికిఁ దెలియ
వారలకు వేగ మోక్షంబు వచ్చు ననఘ
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 96

సీ. కూర్మావతారమై కుధరంబు క్రిందను
గోర్కెతో నుండవా కోమరు మిగుల
వరహావతారమై వనభూములను జొచ్చి
శిక్షింపవా హిరణ్యాక్షు నపుడు
నరసింహమూర్తివై నరభోజను హిరణ్య
కశిపునిఁ ద్రుంపవా కాంతి మీఱ
వామనరూపమై వసుధలో బలిచక్ర
వర్తి నణంపవా వైర మడఁగి
తే. యిట్టిపను లెల్లఁ జేయఁగా నెవ్వరికిని
దగును నరసింహ నీకె కాఁ దగును గాక
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 97

సీ. లక్ష్మీశ నీదివ్యలక్షణగుణములఁ
వినఁ జాల కెప్పుడు వెఱ్ఱినైతి
నావెఱ్ఱిగుణములు నయముగా ఖండించి
నన్ను రక్షించు మోహనలిననేత్ర

నిన్నె నే నమ్మితి ౘ నితరదైవముల నే
నమ్మలే దెప్పుడు ౘ నాగశయన
కాపాడినను నీవె ౘ కష్టపెట్టిన నీవె
నీపాదకమలముల్ ౘ నిరత మేను
తే. నమ్మియున్నాను నీపాదనళినభక్తి
వేగ దయచేసి రక్షించు ౘ వేదవేద్య
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ ౘ దురితదూర. 98

సీ. అమరేంద్రవినుత ని ౘ న్ననుసరించినవాఁడు
ముక్తిఁ బొందిరి వేగ ౘ ముదముతోను
నీపాదపద్మముల్ ౘ నెఱ నమ్మియున్నాను
నాకు మోక్షం బిమ్మ ౘ నళిననేత్ర
కాచి రక్షించు నన్ ౘ గడతేర్చు వేగమే
నీసేవకునిఁ జేయు ౘ నిశ్చయముగఁ
గాపాడినను నీకుఁ ౘ గైంకర్యపరుఁడ నై
చెలఁగి నీపనులను ౘ జేయువాఁడ
తే. ననుచుఁ బలుమాఱు వేఁడెద ౘ నబ్జనాభ
నాకుఁ బ్రత్యక్ష మగుము ని ౘ న్నమ్మినాను
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ ౘ దురితదూర. 99

సీ. శేషప్ప యనుకవి ౘ చెప్పినపద్యముల్
చెవుల కానందమై ౘ చెలఁగుచుండు
నేమనుజుం డైన ౘ నెలమి నీశతకంబు
భక్తితో విన్న సత్ఫలము గలుగుఁ

జెలఁగి యీపద్యముల్ చేర్చి వ్రాసినవారు
కమలాక్షుకరుణను గాంతు రెపుడు
నింపుగాఁ బుస్తకం బెపుడుఁ బూజించిన
దురితజాలంబులు దొలఁగి పోవు
తే. నిద్ది పుణ్యాకరం బని యెపుడు జనులు
గష్ట మెన్నక పఠియింపఁ గలుగు ముక్తి
భూషణవికాస శ్రీధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర. 100

నృసింహశతకము

సంపూర్ణము.

Ananda Press, Madras.